# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

17 వ వసంతంలోకి







మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

సోమవారం 22 ఏప్రిల్ 2024 పేజీలు 8


# కేడిని దించాం మోడీని దించాల్సిందే..!



- ఢిల్లీ మోడీ గల్లి కేడి రాష్ట్రానికి చేసింది ఏమిటి.
- మోడీ ఇస్తానన్న 20 లక్షల ఉద్యోగాలు ఏవి
- ఇందిరమ్మ హయాంలోనే ఉద్యోగాలు ఉపాధి దొరికింది
- మెదక్ కార్నర్ మీటింగ్లో సీఎం రేవంత్ రెడ్డి గాటు విమర్శలు

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ,: దేశంలో మోడీ రాష్ట్రంలో కేడి కలిసి రాష్ట్రానికి చేసిన ద్రోహంతో తిరగబడిన ప్రజానీకం రాష్ట్రంలోని కేడిని బొంద పెట్టేశారు ఇక మిగిలింది మోడీ ఏ మోడీని దించాల్సిన సమయం ఆసన్నమైంది మోడీని దించేందుకు కాంగ్రెస్ కార్యకర్తలంతా సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు 20 లక్షల ఉద్యోగాలు ఇస్తానని మాట ఇచ్చిన మోడీ ఎన్ని ఇచ్చారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు రాష్ట్రంలో కెసిఆర్ తిమ్మిదిన్నర ఏళ్ళు దేశంలో మోడీ 10 ఏళ్లు పరిపాలన సాగించి ఇలాంటి ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించలేదన్నారు దివంగత ప్రధాని ఇందిరమ్మ హయాంలోనే మెదక్ జిల్లాకు ఇక్రిశాట్ బిహెచ్ఈఎల్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ వంటి సంస్థలు తెచ్చి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించారు అన్నారు కెసిఆర్ తనతో 20 మంది ఎమ్మెల్యేలు టచ్ లో ఉన్నారని మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారు తన ప్రభుత్వాన్ని ఎమ్మెల్యేలను టచ్ చేస్తే బట్టలు ఊడదీసి ఉరికిస్తానని కేసీఆర్ ను హెచ్చరించారు

వివరాలు 2లో

# మిస్టరీగా మారిన... అనిల్ మృతి కేసు..?

- ఇస్నాపూర్ నుండి వెళ్లినఅనిల్ఆగింది ఎక్కడ..?
- మృతుని ద్విచక్ర వాహనం లాక్కుంది ఎవరు..?
- అనిల్మృతిలో అన్నీ అనుమానాలే..?
- సీ.సీ ఫుటేజ్ లేక మందకొడిగా సాగుతున్న విచారణ..?
- ఇరు రాష్ట్రాల్లో సంచలనంగా మారినసూర్యకథనం!



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; ఏ.పీ,డీజీపీ కార్యాలయ సెక్షన్స్ సూపరెంట్ ఆర్.అనిల్ కుమార్ మృతి కేసు మిస్టరీగా మారింది..?ఆయన మృతి కేసులో ఎన్నో చిక్కు ముళ్ళు ఉన్నట్లు ఊహా గానాలు వినిపిస్తున్నాయి..?

వివరాలు 2లో

# క్రీడలు మనిషికి, మనిషికి మధ్య... ప్రేమానురాగలు పెంచుతాయి

- క్రీడాకారులు సమ్మర్ క్యాంపును వినియోగించుకోవాలి.
- క్రికెట్ సమ్మర్ క్యాంప్ ప్రారంభోత్సవంలో గజ్వేల్ సిఐ సైద.



గ్రజ్వేల్ / సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ హెచ్ సి ఎ మరియు ఉమ్మడి మెదక్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ సహకారంతో గజ్వేల్ నియోజకవర్గ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షులు హరిచంద్రప్రసాద్ సారధ్యంలో క్రికెట్ సమ్మర్ క్యాంపును గజ్వేల్ సి ఐ సైద అదనపు సి ఐ ముత్యం,జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు దేశబోయిని నర్సింహులు వారితో కలిసి ఆదివారం రోజున క్యాంపును ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువ క్రీడాకారులు సమ్మర్ క్యాంపును వినియోగించుకోని ముందుకు సాగాలని సూచించారు.

వివరాలు 2లో

# ఇందిరమ్మ వారసుడిగా నీలం మధును గెలిపించండి



దుర్గమ్మ సాక్షిగా చెబుతున్న రుణమాఫీ చేసి తీరుతాం.

దుబ్బాక ఎన్నికల్లో రఘునందన్ చేసిన హామీ నెరవేరిందా

- మల్లన్న సాగర్ లో రైతులను ముంచిన వెంకటరామిరెడ్డికి ఓట్లు ఎలా వేస్తారు.

వివరాలు 2లో

# కేడిని దించాం మోడీని దించాల్సిందే..!

మొదటిపేజీ తరువాయి...

తన ఎమ్మెల్యేలను తన ప్రభుత్వాన్ని తాకాలని ప్రయత్నిస్తే హై టెన్షన్ కరెంటు వైర్ల కాల్చి బూడిద చేస్తామని అన్నారు పదేళ్లు దేశంలో ప్రధానిగా ఉన్న మోడీ మూడోసారి ప్రధాని అయితే దేశాన్ని నిలవడం కాకుండా చంద్రమండలాన్ని ఏమైనా ఏలుతారని ఎద్దేవా చేశారు ఢిల్లీలో ఉన్న మోడీ ఫామ్ హౌస్ లో ఉన్న కేడీ కలిసి రాష్టంలోని సంక్షేమ పథకాలను ఆపేందుకు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు దేశంలోని అనేక ప్రాంతాల్లో రైతులను చంపిన బీజేపిని బొంద పెట్టాల్సిన అవసరం ఉందన్నారు నల్లధనాన్ని తెచ్చి పేదల ఖాతాల్లో 15 లక్షలు వేస్తా అని చెప్పిన మోడీ ఎందుకు వేయలేదని ప్రశ్నించారు దేశంలో మోడీని చూశాం రాష్టంలో కేడీని చూశాం. మోడీని కేడిని దించాల్సిన అవసరం ఆసన్నమైందన్నారు గత 20 ఏళ్లుగా బీఆర్ఎస్ బీజేపి మెదక్ నియోజకవర్గం నుండి ఎన్నికయి మెదక్ జిల్లాకు చేసిన అభివృద్ధి ఏమిటో చూపించాలన్నారు ఫీజు రియంబర్స్మెంట్ ఆరోగ్యశ్రీ సబ్సిడీ గ్యాస్ వంటి సంక్షేమ పథకాలను సమర్థవంతంగా కొనసాగిస్తామన్నారు రాబోయే పంద్రాగస్టు వరకు రైతులకు రెండు లక్షల రుణాలను ఏకకాలంలో మాఫీ చేసి తీరుతానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రమాణం చేశారు రాబోయే ఖరీఫ్ సీజన్ నుండి రైతులు పండించిన ధాన్యానికి 500 బోనస్ ఇచ్చి కొనుగోలు చేస్తామన్నారు రాష్ట్రంలో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు ఆయన వెంట రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దామోదర్ రాజనర్సింహ కొండా సురేఖ ఉన్నారు

# మిస్టరీగా మారిన... అనిల్ మృతి కేసు..?



మొదటిపేజీ తరువాయి...

అయితే తెలంగాణ ప్రాంతానికీ చెందిన ఆర్.అనిల్ కుమార్ విజయవాడ డి.జి.పి కార్యాలయంలో సెక్షన్ సూపర్డెంట్ గా విధులు నిర్వహిస్తున్నట్లు సమాచారం.సంగారెడ్డి జిల్లా పటాన్చెరు మండలం ముత్తంగి డి.ఎన్ కాలనీలో నివాసం ఉండే అనిల్ వివాహం జరిగిన కొద్ది కాలానికే భార్యతో విడిపోయి డి.ఎన్ కాలనీలో తన తల్లితో కలిసి నివాసం ఉంటున్నాడు.ఐతే సెలవులకు అనుగుణంగా విజయవాడ నుండి ముత్తంగి గ్రామ డీ.ఎన్ కాలనీలోని తన నివాసానికి ప్రయాణం సాగించేవాడు.ఇందులో భాగంగానే గత శనివారం విజయవాడలో విధులు ముగించుకొని ముత్తంగి లోని తన నివాసం చేరుకున్న అనిల్ ను ఆయన తల్లి సోమవారం ఉదయం తెల్లవారుజామున విజయవాడలో విధుల్లో పాల్గొనాలనీ తానే స్వయంగా అటోలో ఎక్కించినట్లు ఆయన తల్లి అంటుంది.అయితే అదే రోజు(సోమవారం)ఉదయం సుమారు 8,9 గంటల మధ్య బంధువులకు అనిల్ ఇస్నాపూర్ లో ఎదురుపడగా అనిల్ ద్విచక్ర వాహనం ఏది అని ప్రశ్నిస్తేవారు లాక్కున్నారుఅని అనిల్ సమాధానం చెప్పినట్లు ఆయన బంధువులు ఆరోపిస్తున్నారు. అనంతరం అనిల్ ద్విచక్ర వాహనం గురించి స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తానని వెళ్లి ఫిర్యాదు చేయకుండానే తిరిగి ఇంటికి వచ్చి అదే రోజు సాయంత్రం మళ్లీ బయటకు వెళ్లి మంగళవారం ఉదయం ఇస్నాపూర్ చౌరస్తాలో శవమై కనిపించినట్లు ఆయన కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఐతే ఈ ఖాళీ సమయంలో అనిల్ ఎవరెవరితో కలిశాడు..?అనిల్ వాళ్ళ ఇంటిలోనీ వారీ మొబైల్ ఫోన్ నుండి ఎవరెవరితో సంభాషించాడు..?ఇంతకీ మృతుడు అనిల్ ద్విచక్ర వాహనం లాక్కున్నది ఎవరు.?అనిల్ తరచూ ఇద్దరు వ్యక్తులను కలుస్తుండేవాడు అని వారి కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.ఆ ఇద్దరు వ్యక్తులు అనిల్ అకౌంట్ నుండి గతంలో 30వేల రూపాయలు డ్రా చేసుకుంటే అనిల్ బంధువులు ఆ ఇద్దరిని బెదిరించి ఇంకోసారి ఇటుపక్క రావద్దు అని హెచ్చరించినట్లు బంధువులు అంటున్నారు. ఇంతకీ ఆ ఇద్దరు ఎవరు..?ఈ అనుమానాస్పద మృతికి ఆ ఇద్దరికీ ఏమైనా సంబంధం ఉందా..? పోలీసుల విచారణలో అసలు రహస్యం వెలుగుచూచే అవకాశం ఉంది.అయితే విచారణలో సీసీ కెమెరాల మోరాయింపు పోలీసులకు పెద్ద తలనొప్పిగా మారి విచారణ మందకోడిగా సాగుతున్నట్లు తెలుస్తుంది..?

**అనిల్మృతి పై మాకు అనుమానాలు ఉన్నాయి..!**
**అనిల్ కుటుంబ సభ్యులు.**

అనిల్ కుమార్ మృతిపై మాకు అనుమానాలు ఉన్నాయని వీటికి సంబంధించిన వివరాలను స్థానిక పోలీస్ స్టేషన్ లో సి.ఐ కి ఇచ్చామని ఆయన కుటుంబ సభ్యులు అంటున్నారు. శనివారం ముత్తంగిలో ఆయన కుటుంబ సభ్యులు విలేకరులతో మాట్లాడుతూ అనిల్ శరీర భాగాలపై గాయాలు ఉన్నాయనీ అలాగే ఆయన వేసుకున్న దుస్తులు అస్తవ్యస్తంగా ఉండడం పట్ల,అంతేకాకుండా ఆయన బ్యాగు బురదలో పడ్డట్లు ఉందని,ఆయన మృతిపై మాకు ఎన్నో అనుమానాలు ఉన్నాయని అన్నారు. ఇద్దరు వ్యక్తులు తరచూ అనిల్ తో కలిసి మద్యం సేవించే వారినీ వారి వివరాలను స్థానిక పోలీసులకు అప్పగించామని ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు.స్థానిక పోలీసులు పూర్తి విచారణ జరిపి నిజానిజాలను నిగ్గు తేల్చి ఒకవేళ ఎవరైనా హత్య చేసినట్లు ఉంటే వారిని కఠినంగా శిక్షించి తమ కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతున్నామని అన్నారు.

**ఇరు రాష్ట్రాల్లో సంచలనంగా మారిన నిఘానేత్రం గుడ్డిదైందా..!**
**అనే సూర్యవార్తా కథనం..!**

శుక్రవారంసూర్య దినపత్రికలో ప్రచురితమైన నిఘానేత్రం గుడ్డిదైందా..?అన్న వార్తా కథనం హిరు రాష్ట్రాల్లో సంచలనంగా మారింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట పోలీస్ గ్రూపుల్లో ఈ వార్త శుక్ర,శనివారాల్లో చక్కర్లు కొట్టింది.అంతే కాకుండా సంగారెడ్డి జిల్లాలో సైతం ఈ వార్తపై చర్చ సాగింది. ఇంతకు ఏ.పీ,డీ.జీ.పీ కార్యాలయ సెక్షన్ సూపర్డెంట్ ఆర్.అనిల్ కుమార్ మృతి మిస్టరీ అని వెలుగులోకి తెచ్చిన సూర్య పత్రికను పలువురు అభినందించారు. సంచలనాల కథనాలతో సమస్యలను వెలుగులోకి చేస్తున్నసూర్యదినపత్రిక కథనాలపై ప్రజల్లో చర్చ సాగుతుంది.

## క్రీడులు మనిషికి, మనిషికి మధ్య... ప్రేమానురాగలు పెంచుతాయి

మొదటిపేజీ తరువాయి...

యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని కోరారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి పెంపొందించడమే కాక మనిషికి, మనిషికి మధ్య ప్రేమానురాగాలు పెంచుతాయని పేర్కొన్నారు.క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి, క్రీడల్లో పాల్గొని తమ ప్రతిభను కనబరిచి దూరాలవాట్లకు దూరంగావుంటు స్నేహపూర్వకం ప్రదర్శించాలని కోరారు ఈ కార్యక్రమంలో క్రికెట్ అసోసియేషన్ ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేందర్ రెడ్డి గజ్వేల్ నియోజకవర్గ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు హరిచంద్రప్రసాద్, లయన్స్ అఫ్ స్నేహ అధ్యక్షులు శ్రీనివాస్,గజ్వేల్ అసోసియేషన్ సభ్యులు బాకీ స్వామి, గౌస్, లతీఫ్ ఖాన్ , రవి ,గోపి, భాస్కర్, శ్రీను, ఖాజాపాషా మరియు క్రాడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



నారాయణఖేడ్ సూర్య మెజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం పట్టణంలోని కృష్ణమూర్తి సెట్ సోదరుడు వెంకటేష్ సెట్ నూతన గృహప్రవేశ కార్యక్రమం ఆదివారం జరగక అట్టి కార్యక్రమానికి హాజరై నూతన గృహప్రవేశ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్ర శేఖర్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారికి శాలువా కప్పి సన్మానించిన వెంకటేష్ సెట్ ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భోజి రెడ్డి మాజీ ఎంపీటీసీ పండరీ రెడ్డి కార్యకర్తల నాయకులు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు

## ఉపాధి హామీ పనుల పరిశీలన



ఝరాసంగం,మేజర్ న్యూస్:ఝరాసంగం మండలంలోని కంబాలపల్లి లో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను శనివారం స్థానిక ఎంపీడీవో సుధాకర్ పరిశీలించారు. గ్రామ శివారులో ఉపాధి హామీ కింద కూలీలు చేపడుతున్న ఫ్లడ్ బండ్ పనులన తీరును గమనించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ కూలీలతో మాట్లాడుతూ తగిన వివరాలను సేకరించి పరిష్కార మార్గం చూపించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఏపీవో రాజ్ కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ వారసుడిగా నీలం మధును గెలిపించండి

దుర్గమ్మ సాక్షిగా చెబుతున్న రుణమాఫీ చేసి తీరుతాం.
-దుబ్బాక ఎన్నికల్లో రఘునందన్ చేసిన హామీ నెరవేరిందా
- మల్లన్న సాగర్ లో రైతులను ముంచిన వెంకటరామిరెడ్డికి ఓట్లు ఎలా వేస్తారు.



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి: ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించి జిల్లా అభివృద్ధి కోసం కృషిచేసిన దివంగత నేత ఇందిరమ్మ వారసుడిగా బడుగు బలహీన వర్గాల నేత నీలం మదునం భారీ మెజారిటీతో గెలిపించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు ఏడుపాయల దుర్గమ్మ సాక్షిగా చెబుతున్న రెండు లక్షల రుణమాఫీని చేసి తీరుతా వచ్చే పంట నుండి 500 బోనసులు ఇచ్చి కొనుగోలు చేస్తాం కాంగ్రెస్ శ్రేణులు ఉత్సాహంతో పనిచేసి కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు గత ఎన్నికల్లో దుబ్బాక నియోజకవర్గం లో ఎమ్మెల్యేగా గెలిచే ముందు రఘునందన్ రావు పదివేల కోట్ల రూపాయలతో దుబ్బాకకు మోడీ నిధుల ద్వారా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారని ఆ హామీని ఎంతవరకు నెరవేర్చాలని ఆయన ప్రశ్నించారు మల్లన్న సాగర్ లోని ముంపు గ్రామాల ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి కాసిం రాజ్వీ లాగా వ్యవహరించిన నాటి కలెక్టర్ నేటి బీహార్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి ఏం మొహం పెట్టుకుని కోట్లు అడుగుతున్నారని ఆయన అన్నారు జిల్లాతో సంబంధం లేకపోయినా ఇక్కడికి వచ్చి పోటీ చేస్తున్న వెంకట్రాంరెడ్డిని ఎలా ఆదరిస్తారని ఆయన అన్నారు మోడీ రాష్టంలోని కేడి ఇద్దరు కలిసి మెదక్ నుండి గత 20 ఏళ్లుగా తమ పార్టీ అభ్యర్థులు మెదక్ నుండి గెలిచినప్పటికి మెదక్కో వారు చేసిన అభివృద్ధి ఏమిటో చూపించాలన్నారు నయా పైసా కూడా మెదక్ కు కేటాయించని మోడీ కేడి అభ్యర్థులను చిత్తుగా ఓడించాల్సిన సమయం ఆసన్నమైంది అన్నారు రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ మంత్రిగా ఉన్న హరీష్ రావు మెదక్ ప్రజలను మభ్యపెడుతూ లబ్ది పొందారున్నారు వారు 9:30 ఏళ్ల పరిపాలనలో మెదక్ కు చేసిన అభివృద్ధి ఏమిటో చూపాలి అన్నారు పొడవుగా పెరిగినప్పటికీ మాజీ మంత్రి హరీష్ రావుకు బుర్ర లేనట్టుగా వ్యవహరిస్తున్నారన్నారు తొమ్మిదిన్నరలలో చేసింది ఏమిటో చెప్పకుండా వంద రోజుల పరిపాలన పై అసత్యపు ఆరోపణలు చేస్తున్నారన్నారు మామా అల్లుళ్లు అయ్యా కొడుకులు వాళ్ళయ్యతో కలిసి వచ్చిన చేసేదేమీ లేదన్నారు తమ పరిపాలనపై తప్పుడు ప్రచారాలు చేస్తే తరిమికొట్టాల్సి వస్తుందని హెచ్చరించారు...... కెసిఆర్ ఇంకా భ్రమ్మ లోనే ఉన్నాడు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇంకా ముఖ్యమంత్రిని అనే భ్రమలోనే ఉన్నారని ఏది పడితే అది వాగుతూ దిగజారిపోతున్నారని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విమర్శించారు ఇంకా తాను అధికారంలోనే ఉన్నట్టుగా భ్రమలో ఉండి ఏవేవో వాగుతున్నారని వారి వాగుడును వినలేకే పామోదులో పడుకునేలా ప్రజలు చేశారని అది గుర్తుంచుకొని కేసీఆర్ మాట్లాడితే బాగుంటుందని శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రాహుల్ గాంధీ ప్రధాని అయితేనే దేశంలో అన్ని సంక్షేమ పథకాలు పేదలకు అందుతాయని అని అన్నారు .... మధును గెలిపించి పంపుదాం మెదక్ పార్లమెంట్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న నీలం మధును భారీ మెజారిటీతో గెలిపించి ఢిల్లీకి పంపుదామని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు రాహుల్ను ప్రధానిగా చేయాలంటే నీలం మధు ముదిరాజును మనం గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన పేర్కొన్నారు గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఇచ్చిన విజయం మాదిరిగానే ఈ ఎన్నికల్లో భారీ మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు

## సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును కలిసిన స్థానిక ప్రజలు



దుందిగల్ మేజర్ న్యూస్ :కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాలకు చెందిన ప్రజలు ఆదివారం శంభీపూర్ కార్యాలయంలో ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్థానికంగా నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఎమ్మెల్సీ సానుకూలంగా స్పందించారు. అదే విదంగా వివిధ శుభకార్యాలు, హనుమాన్ జయంతి ఉత్సవాలకు రావాలని ఆహ్వాన పత్రికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ప్రతిష్ఠ మహోత్సవ వేడుకలు



దుందిగల్ మేజర్ న్యూస్ :కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మునిసిపాలిటీ పరిధి బహదూర్ పల్లిలోని సాయి నాథ్ సొసైటీలో ఆదివారం శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ మహోత్సవంలో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ముఖ్యఅతిథిగా పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ గ్రంథాలయ చైర్మన్ నాగరాజు యాదవ్, పాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, వైస్ చైర్మన్ పద్మారావు, కౌన్సిలర్ భారత్ కుమార్, సీనియర్ నాయకులు శివనూరు మల్లేష్, సగ్గిడి శ్రీనివాస్, మునిసిపల్ యూత్ అధ్యక్షులు మైసిగారి శ్రీకాంత్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టి.డి.పి. అధినేత నారా చంద్రబాబు నాయుడు జన్మదినోత్సవ వేడుకల కేక్‌ను కట్‌చేసిన సి.ఆర్.స్వరూపారాణి



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ఃటి.డి.పి. జాతీయ అధినేత,మాజీ సి.ఎం. నారా చంద్రబాబు నాయుడు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని విజయనగం కాలనీలో టి.డి.పి. గ్రేటర్ మహిళా విభాగం సీనియర్ నాయకురాలు సి.ఆర్. స్వరూపారాణి ఆధ్వర్యంలో ఘనంగా నారా చంద్రబాబు నాయుడు జన్మదినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సి.ఆర్. స్వరూపారాణి ప్రత్యేకంగా కేక్‌ను కట్‌చేసి,అందరికి తినిపించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మే నెల 13వ తేదిన జరిగే అసెంబ్లీ,లోక్‌సభ ఎన్నికల్లో టి.డి.పి.భారీ మెజారిటీని సాధించడం తథ్యమని,రాబోయే సి.ఎం.కూడ నారా చంద్రబాబు నాయుడుఅని ఆమె జోస్యం పలికారు.

# వెంకటేశ్వర శతకం ఆవిష్కరణ



ముషీరాబాద్ /రవీంద్ర భారతి మేజర్ న్యూస్‌తెలంగాణ కవుల సంఘం సుతారవు వెంకట నారాయణ - కళా సూర్య కల్చరల్ ఆర్గనైజేషన్ అనుముల ప్రభాకరా చార్య ఆధ్వర్యం లో శతకం పుస్తకావిష్కరణ రవీంద్రభారతి లో జరిగింది.డాక్టర్ జనువాడ రామస్వామి రచించిన -విజయ లక్ష్మి వెంకటేశ శతకం సీస పద్యాల శతకం ఆవిష్కరణ జరిగింది.పద్మశ్రీ కొలకులూరి ఇనాక్ సుధామ విహారి గిరిజా మనోహర్ సురేష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కవిసమ్మేళనం స్ఫూర్తి వంతం గా సాగింది.

# స్థోమత, సౌకర్యాన్ని కోరుకునే ఎన్ఆర్ఐలకు టర్మ్ ఇన్సూరెన్స్

జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్; భారతదేశంలోని ప్రముఖ ఆన్లైన్ బీమా మార్కెట్ప్లేస్ అయిన పాలసీబజార్, దాని ప్లాట్ఫారమ్ ద్వారా భారతదేశం నుండి టర్మ్ ఇన్సూరెన్స్ను ఎంచుకునే నాన్-రెసిడెంట్ ఇండియన్స్ (ఎన్ఆర్ఐ లు) పరంగా గణనీయమైన పెరుగుదలను చూస్తోంది. భారతీయ బీమా మార్కెట్ అందించే అసమానమైన సౌలభ్యం, స్థోమత మరియు లభ్యత కారణంగా ఈ పెరుగుదల కనిపిస్తుంది. భారతదేశంలో టర్మ్ ఇన్సూరెన్స్పై పెరుగుతున్న ఆసక్తికి అనేక అంశాలు దోహదం చేస్తున్నప్పటికీ, స్థోమత, సౌలభ్యం ప్రాథమిక కారణాలుగా నిలుస్తాయి. యుఎస్ , యుకె , కెనడా, యూఏఈ, సింగపూర్ వంటి దేశాలలో నివసిస్తున్న ఎన్ఆర్ఐ లకు భారతదేశం ప్రాధాన్యత ఎంపికగా ఉద్భవించడంతో, 18-60 ఏళ్ల మధ్య వయస్కుల మధ్య డిమాండ్ ఆకట్టుకునే రీతిలో ఇయర్ ఆన్ ఇయర్ 130% వృఎద్ధిని సాధించింది. యూఏఈ , సింగపూర్లో నివసిస్తున్న ఎన్ఆర్ఐలకు భారతదేశం నుండి టర్మ్ పాలసీల ధర 30-50% వరకు తక్కువ. అదనంగా, రూ. 5 కోట్ల వరకు కవరేజీ ఉన్న పాలసీలను భారతదేశం నుండి టెలి-మెడికల్ చెక్-అప్లతో సులభంగా పొందవచ్చు. నియంత్రిత పాలసీ నిబంధనలు, కవరేజీని కలిగి ఉన్న కొన్ని దేశాల మాదిరిగా కాకుండా, భారతీయ టర్మ్ ప్లాన్లు 99 సంవత్సరాల వరకు కాల వ్యవధికి కవరేజీని అందిస్తాయి. పాలసీబజార్ జాయింట్ గ్రూప్ సీఈఓ సర్బ్వీర్ సింగ్ మాట్లాడుతూ, మేము ఎన్ఆర్ఐ ల నుండి, ముఖ్యంగా గల్ఫ్ దేశాలు మరియు ఎంపిక చేసిన యూరోపియన్ దేశాల నుండి టర్మ్ ఇన్సూరెన్స్ కొనుగోళ్లలో విపరీతమైన వృఎద్ధిని చూస్తున్నాము. పోటీ ధర, కవరేజీలు మరియు వీడియో/టెలి మెడికల్ల ద్వారా క్రమబద్ధీకరించబడిన ప్రాసెసింగ్తో సహా భారతీయ బీమా సంస్థలు అందించే అసమానమైన ప్రయోజనాలు ఈ డిమాండ్కు గణనీయమైన సహకారాన్ని అందిస్తున్నాయి. ఎన్ఆర్ఐలు తమపై ఆధారపడిన వారి భవిష్యత్తును భద్రపరచడం మరియు భారతీయ టర్మ్ ఇన్సూరెన్స్ పాలసీలను ఎంచుకోవడం యొక్క ప్రాముఖ్యతను గుర్తించడం చాలా సంతోషాన్నిస్తుంది... అని అన్నారు . పాలసీబజార్లో టర్మ్ ఇన్సూరెన్స్ హెడ్ రిషబ్ గార్గ్ మాట్లాడుతూ భారతదేశం నుండి టర్మ్ ప్లాన్లలోని వినియోగదారు-కేంద్రీకృఎత ఫీచర్లు ఎన్ఆర్ఐలను ఎక్కువగా ఆకర్షిస్తున్నాయి, వీటిలో అదనపు ఖర్చు లేకుండా ప్రీమియం వాపసు, ప్రాణాంతక అనారోగ్యానికి ముందస్తు చెల్లింపులు, శాశ్వత అంగవైకల్యానికి ప్రీమియం మినహాయింపులు వంటివి ఉన్నాయి.. అని అన్నారు. ఎన్ఆర్ఐలు వారి అవసరాలు మరియు ప్రాధాన్యతల ప్రకారం తగిన ప్లాన్లను బ్రౌజ్ చేయడానికి పాలసీబజార్ యొక్క శోధన మరియు పోలిక ఇంజిన్ను కూడా ఉపయోగించుకోవచ్చు.

# అంతర్జాతీయ ప్రయాణం కోసం ఉత్తమ క్రెడిట్ కార్డ్‌లు

జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్; తమ అంతర్జాతీయ ప్రయాణ ఖర్చులపై ఆదా చేయడానికి, సాధారణంగా వినియోగదారులు తక్కువ ఫారెక్స్ మార్క్-అప్ ఛార్జీలు కలిగిన క్రెడిట్ కార్డ్ ల కోసం చూస్తారు. అయితే, అంతర్జాతీయ యాత్రికులు క్రెడిట్ కార్డ్ని తమ ప్రయోజనం కోసం ఉపయోగించుకోవటానికి అనేక ఇతర మార్గాలు కూడా ఉన్నాయి. కాంప్లిమెంటరీ ఇంటర్నేషనల్ లాంజ్ యాక్సెస్, అంతర్జాతీయంగా చేసే వినియోగం పై వేగవంతమైన రివార్డ్లు, ఎయిర్‌పోర్ట్ లాంజ్ సేవ మొదలైన ప్రయోజనాలు కూడా వినియోగదారులు గణనీయమైన మొత్తాన్ని ఆదా చేయడంలో సహాయపడతాయి. ఇటువంటి ప్రయోజనాలు సాధారణంగా ప్రీమియం మరియు సూపర్-ప్రీమియం క్రెడిట్ కార్డ్లపై అందుబాటులో ఉంటాయి. కాబట్టి, అర్హత అనేది పరిగణనలోకి తీసుకోవాల్సిన మొదటి విషయాలలో ఒకటిగా ఉంటుంది . అంతర్జాతీయ ప్రయాణానికి క్రెడిట్ కార్డ్ని ఎంచుకునే ముందు, ఆయా సంస్థలు అందించే సేవలు ప్రపంచవ్యాప్తంగా అందుబాటులో ఉన్నాయో లేదో తనిఖీ చేయాలి. ఉదాహరణకు, ఒక కార్డ్ కాంప్లిమెంటరీ హోటల్ మెంబర్‌షిప్‌లను అందిస్తే, ఆ ప్రయోజనం ప్రపంచవ్యాప్తంగా వర్తిస్తుందని మీరు నిర్ధారించుకోవాలి. ప్రయాణ ప్రయోజనాలతో పాటు, రివార్డ్ ప్రోగ్రామ్ మరియు ఇతర ఫీచర్‌లు కూడా మీ ఖర్చు విధానాలకు అనుగుణంగా ఉన్నాయో లేదో తనిఖీ చేయాలి. తక్కువ ఫారెక్స్ మార్క్-అప్ ఫీజు, కాంప్లిమెంటరీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లాంజ్ యాక్సెస్, హోటల్ మెంబర్‌షిప్‌లు మరియు ఇతర ప్రయోజనాల ద్వారా అంతర్జాతీయ ప్రయాణంలో గణనీయమైన పొదుపులను పొందడంలో వినియోగదారులకు సహాయపడే క్రెడిట్ కార్డ్‌లలో ఐడిఎఫ్ సి ఫస్ట్ వెల్త్ క్రెడిట్ కార్డ్, హెచ్ డి ఎఫ్ సి గోల్డ్ రేగాలియా క్రెడిట్ కార్డ్,ఎస్ బి ఐ కార్డ్ ఎలైట్, ఏ యు బ్యాంకు జెనిత్ +క్రెడిట్ కార్డ్, వంటివి ఉన్నాయి

# ప్రవాహోత్సవం



ముషీరాబాద్ మేజర్ న్యూస్ పుస్తకావిష్కరణ :అల్లూరి గౌరీ లక్ష్మి రచించిన ప్రవాహత్సవం కవితా సంపుటిని ముఖ్య అతిథి డాక్టర్ సి భవానీ దేవి చేతుల మీదుగా ఆవిష్కరించారు శ్రీమతి అత్తులూరి విజయలక్ష్మి అధ్యక్షత వహించగా ఈ సభలో డాక్టర్ కొండపల్లి నిహారిణి గౌరవ అతిథిగా పాల్గొని ప్రబాహోత్సవం కవితా సంపుటిని విశ్లేషించారు కవిత్వం అంటే కదిలించేది కవిత్వం అంటే కాలానికి ఎదురిదేది కవిత్వం అనినీహరిణి అన్నారు ఈ కార్యక్రమంలో భూపతి వెంకటేశ్వర్లు రమా శాండిల్య వుట్ట నాగలక్ష్మి మనీ వడ్లమని హైమా భార్గవి ప్రేమ రాజు వాణీ ప్రదీప్ తదితర కవులు కవయిత్రిలు పాల్గొన్నారు.

## 200 పైగా పాపులర్ డబ్బింగ్ షోలు

### సినిమాలతో తమిళ, భాషల కంటెంట్‌లోకి ప్రవేశం

హైదరాబాద్, మేజర్‌న్యూస్: తన భిన్నత్వము, ఒరిజినల్ , డబ్‌డ్ కంటెంట్ యొక్క గొప్ప ఎంపికలను పేరుగాంచిన అమెజాన్ యొక్క ఉచిత వీడియో ప్రసార సర్వీస్ అమెజాన్ మినీటీవీ ఇప్పుడు తన తాజా ప్రకటనతో మరింత ఎక్కువ ప్రేక్షకులకు ఆసక్తికరమైన వార్తను అందించుటకు సిద్ధం అవుతోంది. తన వ్యాప్తిని విస్తరిస్తూ ఈ ప్రసార సేవ తమిళ, తెలుగు భాషలలోకి డబ్ చేయబడిన సుమారు 200పైగా షోలు, చిత్రాల ప్రత్యేకమైన బొకేను ప్రారంభించింది. డబ్ చేయబడిన టైటిల్స్ యొక్క ఆసక్తికరమైన లైన్-అప్‌లో మార్యా్య, హంటర్-టూటేగా నహి తోడేగా, ఫిజిక్స్ వాలా, యాక్షన్-ప్యాక్డ్ దేశభక్తి సిరీస్ రక్షక్ ఫ్యాన్-ప్రియమైన హిందీ ఒరిజినల్స్ ఉన్నాయి. వీటికి తోడు ప్రేక్షకులు ట్విలైట్, నౌ యూ సీ మీ, హంగర్ గేమ్స్ సిరీస్, ది స్టెప్ అప్ ఫ్రాంచైస్, రెడ్, మరెన్నో టైమ్? బస్టర్ చిత్రాలను ఆనందించవచ్చు. సంపూర్ణ కంటెంట్ అందించే ప్రయత్నంలో, ఈ సర్వీస్ వినియోగదారులకు తమిళ, తెలుగు భాషలలోకి డబ్ చేయబడిన కొరియన్, టర్కిష్ , మాండరిన్ షోలు కూడా అందిస్తుంది.

## 23న యూకే, యూరప్ అడ్మిషన్ డే

**- యూని ఎక్స్‌పర్ట్స్ ఓవర్సీస్ ఎడ్యుకేషన్**



బంజారాహిల్స్,మేజర్‌న్యూస్: మరియు యూరప్ దేశాలలో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే విద్యార్థిని విద్యార్థుల కోసం యూని ఎక్స్ పర్ట్స ఓవర్సీస్ ఎడ్యుకేషన్ సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 23న సోమాజిగూడ లోని సంస్థ కార్యాలయంలో మరియు యూరప్ అడ్మిషన్ డే ను నిర్వహిస్తున్నట్లు సంస్థ ఆపరేషన్ హెడ్ ఉమా తెలిపారు. ఈ మేరకు ఆదివారం సోమాజిగూడ లోని సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ... మరియు యూరప్, చదువుకోవాలనుకునే విద్యార్థులకు ఇది ఒక సువర్ణ అవకాశం అని అన్నారు. ఈ ఎడ్యుకేషన్ ఫెయిర్ లో పాల్గొనే విద్యార్థులు, తల్లిదండ్రులు వీసా రికట్మెంట్స్, అడ్మిషన్ రికట్మెంట్స్, స్కాలర్షిప్ ఆప్షన్స్, లాంగర్ స్టే బ్యాక్ ఆప్షన్స్, ట్రావెల్ అప్డేట్స్ ప్రవేశానికి హామీ తదితర అంశాలపై నేరుగా యూనివర్సిటీ ప్రతినిధులతో చర్చించి తమ సందేహాలను నివృఎత్తి చేసుకోవచ్చని తెలిపారు. మరిన్ని వివరాల కోసం 9912328645 నెంబర్ ను సంప్రదించవలసిందిగా కోరారు.

## గోమాతను రాష్ట్ర మాతగా ప్రకటించేందుకు తగిన చొరవ తీసుకోవాలంటూ సినీ నటి కంగానా రౌనత్‌కు వినతి



సిటీబ్యూరో, మేజర్‌న్యూస్ఃహిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రంలోని మండి లోక్‌సభ నియోజకవర్గంనుంచి బి.జె.పి. పార్టీ తరపున ఎన్నికల్లో పోటీ చేస్తున్న సినీనటి కంగానా రౌనత్‌ను లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ ప్రతినిధులు పరమేశ్వరి శర్మ,అజయ్ శర్మలుకల్సి ఆమెకు గోమాత మెమోంటోను అందజేసి విన్నవించారు.

# ఎమ్మెల్యేగా ఉన్నపుడు ఏం చేశాడు.. ఎంపీగా గెలిచి చేసేది ఏముంది..!



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : వచ్చే లోక్ సభ ఎన్నికలో నాలుగు వందల సీట్లతో మళ్ళీ మోడీ ప్రభుత్వం ఏర్పడబోతుంది అంటూ బీజేపీ అధిష్టానం ధీమా వ్యక్తం చేస్తున్నప్పటికీ మెదక్ సీటు గెలుపుపై పలు అనుమానాలు కలుగుతున్నాయి .బీజేపీ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రఘునందన్ రావు కు ఓటమి తప్పదు అంటూ స్వంత పార్టీలోనే అసంతృప్తి నివురు గప్పిన నిప్పులా ఉంది.రఘునందన్ కంటే మాజీ ఎమ్మెల్యే కీర్తి శేషులు సోలిపేట రామలింగారెడ్డి బెటర్ అనే చర్చ సాగుతోంది. రామలింగారెడ్డి మరణానంతరం వచ్చిన ఉప ఎన్నికల్లో అహర్నిశలు శ్రమించి రఘునందన్ రావు ను ఎమ్మెల్యే గా గేలిపించుకుంటే ఎమ్మెల్యే గా ఏం చేశాడు ,ఎంపీగా గెలిచి ఏం చేస్తాడు అనే విమర్శలను స్వంత పార్టీ వారే అసంతృప్తిగా మాట్లాడుకోవడం విశేషం. ప్రజల మధ్య ఉంటూ కార్యకర్తల గుండెల్లో స్థానాన్ని పొందిన వారే నిజమైన నేతలుగా రాణిస్తారంటూ కొందరు తమ అభిప్రాయాలను పంచుకుంటున్నారు. కష్టాలలో అండగా ఉంటూ బాధితుని భుజం తట్టి నేనున్నానని ఏ కార్యకర్తకైనా ఏనాడైనా ఆత్మ స్థైర్యాన్ని, మనో ధైర్యాన్ని కల్పించారా అంటూ ఆరోపణలు ఉన్నాయి.మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి కి గల కారణాలను పునః పరిశీలించుకోవాలని సూచించారు. ఇప్పటికే కొంత మంది స్వంత పార్టీ కార్యకర్తలు, నాయకులు రఘునందన్ రావు కు వ్యతిరేకంగా లో లోపల చాప కింద నీరులా కుల సంఘాల పెద్దలతో మాట్లాడుతూ రఘునందన్ రావు కు ఓటు వేయరాదని ప్రచారం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇలాగే కొనసాగితే ఓటమి తప్పదనే అభిప్రాయాలు వెలువడుతున్నాయి.పార్టీలో కొంత మంది నాయకుల మాటలే నమ్ముతూ మిగతా కార్యకర్తలను, నాయకులను దూరం చేసుకుంటున్నారనే చర్చ సాగుతోంది.ఆయన నమ్మిన వారు ఏ తప్పు చేసినా వారిని మందలించకుండా వెనకేసుకోవడమే కార్యకర్తల్లో అంతర్గతంగా విభేదాలకు కారణం అనే చర్చ సాగుతోంది.ఎవరికీ ఏం తెలుసు అన్ని నాకే తెలుసు అనే అత్యుత్సాహం ప్రదర్శిస్తూ ఒంటరి పోకడ పోతే నష్ట పోయేది ఆయనే అంటూ పలు విమర్శలు వెలువడుతున్నాయి. అసంతృప్తి కార్యకర్తలను, నాయకులను గుర్తించి అందరిని సమన్వయ పరుస్తూ ప్రచారం కొనసాగిస్తే బాగుంటుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# బైక్ ర్యాలీ శోభ యాత్రను విజయవంతం చేయాలి




సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : హనుమాన్ జయంతి సందర్భంగా బజరంగ్దళ్ సిద్దిపేట శాఖ ఆధ్వర్యంలో జరగబోయే వీర హనుమాన్ విజయ యాత్రను విజయ వంతం చేయాలని విహెచ్ పీ నేత గ్యాదరి రాజారాం కోరారు.ఆదివారం రోజున స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ హనుమాన్ జయంతి ఈ నెల 23 న సాయంత్రం 4:00 నుండి రంగదాంపల్లి హనుమాన్ దేవాలయం నుండి ప్రారంభమై సిద్దిపేట పురవీధుల గుండా రూరల్ పోలీస్ స్టేషన్ దాసాంజనేయ దేవాలయం వరకు కొనసాగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా సంఘటిత శక్తిని చాటి చెప్పే రోజు అందుకు ప్రతి హైందవ సోదరుడు కాషాయ జెండా చేతిలో పట్టి హనుమంతుని అండతో వేల సంఖ్యలో మీ బంధువులందరూ కూడా పాల్గొనాలని కోరారు . ఈ సంఘటితశక్తి ఈ దేశానికి ధర్మానికి పునాది వలె ఉంటుందని, అందుకు హైందవ సోదరులు కూడా బైక్ ర్యాలీ శోభాయాత్రను విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భజరంగ్దళ్ జిల్లా సహ సంయోజక్ బైరి మురళి, ధర్మ ప్రసాద్ ప్రముఖ్ పొదిల శ్రీనివాస్, సిద్దిపేట నగర కార్యదర్శి బోనాల శ్రీనివాస్, మట మందిర్ ప్రముఖ్ బచ్చు నాగేందర్ భజరంగ్ దళ్ సిద్దిపేట జిల్లా గోరక్ష ప్రముఖ్ కొరిమి అనిల్ పాల్గొన్నారు.

# అకాల వర్షాలకు రైతులు అధైర్య పడొద్దు

## ప్రతి గింజను కొనుగోలు చేస్తాం

## జిల్లా కలెక్టర్ మను చౌదరి



సిద్దిపేట ప్రతినిధి,మేజర్ న్యూస్ : వరి ధాన్యం కొనుగోళ్ళపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి ఆదివారం రోజున టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. జిల్లాలో గల అన్ని 418 కొనుగోలు కేంద్రాలు ప్రారంభం అయ్యాయి. ఇప్పటివరకు, 11,305 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 2,365 రైతుల నుండి కొనుగోలు చేయడం జరిగిందన్నారు. అన్ని కేంద్రాలలో సరిపడు టార్పాలిన్ కవర్ లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు .అకాల భారీ వర్షాల దృష్ట్యా ఇంకా అవసరమగు చోట్ల టార్పాలిన్ కవర్ లు సమకూర్చాలని మార్కెటింగ్ శాఖను ఆదేశించారు. ఎటువంటి జాప్యం లేకుండా ధాన్యం కొనుగోళ్ళు జరిపి ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించాలని అన్నారు. మాయిశ్చర్ వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, 100% ట్యాబ ఎంట్రీ పూర్తీ చేయాలనీ డి అర్ డి ఓ జయదేవ్, డి సి ఓ తనూజ , పీ డి మెప్మా హనుమంత రెడ్డి లను ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో అధికారులు ఎప్పటికప్పుడు కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోళ్ళను పర్యవేక్షించాలని ఆదేశించారు. రైస్ మిల్లుల వద్ద ధాన్యం దిగుమతి ఎటువంటి జాప్యం లేకుండా వేగంగా జరగాలని, తడిసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని పౌరసరఫరాల శాఖా అధికారులను ఆదేశించారు. రైస్ మిల్లర్లు ధాన్యంలో ఎటువంటి కోతలు పెట్టరాదని ఆదేశించారు. డి సి ఎస్ ఓ,డి ఏం సి ఏస్ సి, డి ఆర్ డీ ఓ, డి సి ఓ సిబ్బంది క్షేత్ర స్థాయిలో పర్యటించి జిల్లాలో అకాల వర్షాలకు పలుచోట్ల తడిసిన ధాన్యాన్ని యుద్ద ప్రాదిపదికన రైస్ మిల్లులకు తరలిసీచాలని అన్నారు. రైతులు దళారుల వద్ద మోసపోకుండా కొనుగోలు కేంద్రాల లోనే ధాన్యం అమ్మి మద్దతు ధర పొందాలని తెలిపారు. జిల్లాలోని కొనుగోలు కేంద్రాలలో అకాల వర్షాలకు ధాన్యం తడిసింది అని రైతులు అధైర్య పడవద్దు. ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేస్తామని బరోసా కల్పించారు.

ఈ టెలి కాన్ఫరెన్సో డిఎం సివిల్ సప్లై హరీష్, డిసిఎస్ఓ తనూజ, డిఆర్డిఓ జయదేవ్, పిడి మెప్మా హనుమంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రాన్ని...

# పరిశీలించిన ఎమ్మెల్యే హరీష్ రావు

- రైతులు అధైర్య పడొద్దు... తొందర పడి తక్కువ ధరకు అమ్మరాదు.
- **2203** రూపాయలు మద్దతు ధర ఇప్పిస్తా.
- వెంటనే వడ్ల కొనుగోలు ప్రారంభినీచాలి.
- **15** రోజుల నుండి వడ్లు పెట్టుకొని ఇక్కడే ఉంటున్నామని తమ ఆవేదనను వ్యక్తం చేసిన రైతులు.
- ప్రభుత్వం వెంటనే మద్దతు ధరకు ధాన్యం కొని రైతులను ఆదుకోవాలి.
- కేసీఆర్ హయాంలో ఇలాంటి కష్టాలు లేవు.
- కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కరెంటు లేక పంటలు ఎండిపోతున్నాయి.
- మోటార్లు కాలిపోతున్నాయి. రైతుబంధు పడడం లేదు.



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : జిల్లా లోని పెద్ద కోడూర్ గ్రామ పరిధిలోని మెట్టు బండల వద్ద వరి కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం రోజున ఎమ్మెల్యే హరీష్ రావు పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.రైతులు అధైర్య పడొద్దు,తక్కువ ధరకు అమ్మరాదని అన్నారు.2203 రూపాయల మద్దతు ధర ఇప్పిస్తానని రైతులకు భరోసా ఇచ్చారు.వెంటనే వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని అధికారులను కోరారు.15 రోజుల నుండి వడ్లు పెట్టుకొని ఇక్కడే ఉంటున్నామని పలువురు రైతులు ఎమ్మెల్యే కు చెప్పుతూ వారి బాధలను వెళ్లబోసుకున్నారు.ప్రభుత్వం వెంటనే మద్దతు ధరకు కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.కేసీఆర్ హయాంలో ఇలాంటి కష్టాలు లేవనీ అన్నారు.మోటార్లు కలిపోతున్నాయి, రైతు బంధు పడటం లేదనీ అగ్రహం వ్యక్తం చేశారు.రెండు లక్షల రుణ మాఫీ ఏదని,500 రూపాయల బోనస్ ఎగ్గొట్టారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు చేసిన మోసాన్ని వివరించారు.

# సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్ జన్మదిన వేడుకలు




సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణంలోని చింత ప్రభాకర్ నివాసంలో ఆయన జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. నియోజకవర్గంలోని ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు , కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని శాలువాలతో సన్మానించి కేక్ కట్ చేసి చింతా ప్రభాకర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్, శివరాజ్ పాటిల్, మున్సిపల్ కౌన్సిలర్లు ఆకుల శివకుమార్, వీరేశం, నసిరోద్దీన్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు చీల మల్లన్న, రాజు డాకూరు అశోక్, శివకుమార్, బిఆర్ఎస్ కొండాపూర్ మండల అధ్యక్షులు విఠల్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ ప్రజల సంతోషమే నా.. జీవిత లక్ష్యం

## అడబిడ్డకు పుస్తే మాట్టేల పంపిణీ తాజా మాజీ సర్పంచ్ రాచర్ల నరేష్



జగదేవపూర్,మేజర్ న్యూస్ : గ్రామ ప్రజల సంతోషమే తన సంతోషమని గ్రామంలో ఉన్న ఆడబిడ్డలు తమ తోబుట్టువులని వారికి సేవచేయడంలో ఉన్న ఆనందం మరికటి లేదని తాజా మాజీ సర్పంచ్, మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు రాచర్ల నరేష్ గుప్తా అన్నారు. ఈ సందర్భంగా జగదేవపూర్ మండలంలోని చాట్లపల్లి గ్రామానికి చెందిన వేముల సిద్ధవ్వ బిక్షపతి కూతురు పునర్విక (దివ్య) వివాహమునకు గ్రామ తాజా మాజీ సర్పంచ్ రాచర్ల నరేష్ గుప్తా తన సొంత ఖర్చులతో పుస్తే మెట్టలు అందజేశారు.వారు మాట్లాడుతూ తాను గత ఐదు సంవత్సరాలు గ్రామ సర్పంచ్ గా వ్యవధిలో గ్రామంలో అనేక రకాలుగా సేవలు చేశానని పదవులు వాస్తు.. పోతాయని పదవులు ఉన్న లేకున్నా నా.. గ్రామ ప్రజలకు ఏ కష్టం వచ్చినా వారికి సేవ చేయడంలో ముందుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కావ్య దర్గయ్య, భూమల్ల లింగం ఉన్నారు. పుస్తె మట్టెలు బహూకరించి నందుకు గాను తల్లిదండ్రులు సర్పంచ్ ధన్యవాదాలు తెలిపారు.

# బాధితునికి సెల్‌ఫోన్ అప్పగింత




మద్దూర్/మేజర్ న్యూస్ : మద్దూరు మండలంలోని రేబర్తి గ్రామానికి చెందిన అందే మహేందర్ అనే వ్యక్తి మూడు నెలల క్రితం మొబైల్ ఫోన్ పోగొట్టుకోవడంతో ఆ మొబైల్ ఫోన్ ఈరోజు బాధితునికి అప్పగించడం జరిగిందని మద్దూరు ఏఎస్ఐ విజయ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ విజయ్ కుమార్ మాట్లాడుతూ గత మూడు నెలల క్రితం రేబర్తి గ్రామం నుండి సిద్దిపేట వెళ్తుండగా రేబర్తి గ్రామానికి చెందిన అందే మహేందర్ అనే వ్యక్తి మొబైల్ పోగొట్టుకోవడంతో తాను ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈరోజు సి,ఇ, ఐ,ఆర్ పోర్టల్ ద్వారా మొబైల్ ఫోన్ గుర్తించి యజమానికి అప్పగించడం జరిగిందన్నారు. మండల ప్రజలు ఎవరైనా మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నట్లయితే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలన్నారు.

# నేటి నుండి సిద్దేశ్వర స్వామి జాతర ఉత్సవాలు



ఝరాసంగం, మేజర్ న్యూస్: ఝరాసంగం మండలంలోని పొట్టిపల్లి గ్రామ శివారులో ప్రకృతి రమణీయతల మధ్యన, అతి పురాతనమైన శ్రీ సిద్దేశ్వర స్వామి దేవాలయం ఉంది. ప్రతి సంవత్సరం ఇక్కడ జాతర ఉత్సవాలను నిర్వాహకులు ఘనంగా చేపడతారు. ఈసారి కూడా ఉత్సవాలను నిర్వహించడానికి ఆలయాన్ని ముస్తాబు చేశారు. ఈసారి కూడా జాతర ఉత్సవాలు మూడు రోజులపాటు నిర్వహిస్తున్నట్లు అలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. సోమవారం శిఖరపూజ, ధ్వజారోహణం, స్వామివారికి రుద్రాభిషేకం, నిర్వహించి ఉత్సవాలు ప్రారంభించనున్నారు. మంగళవారం గ్రామం నుంచి దేవాలయం వరకు పల్లకి సేవ, బుధవారం అగ్నిగుండ ప్రవేశం మహాత్ములచే ప్రవచన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారి తెలిపారు. ఈ ఉత్సవాలకు వివిధ ఆశ్రమాల పీఠాధిపతులు హాజరుకానున్నట్లు వెల్లడించారు. స్వామివారిని దర్శించుకునేందుకు మహారాష్ట్ర, కర్ణాటక తో పాటు జహీరాబాద్, నారాయణఖేడ్, అందోల్, సంగారెడ్డి ప్రాంతాల నుండి భక్తులు భారీ సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉంది. ఈ జాతర ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కమిటీ సభ్యులు కోరారు.

# వైభవంగా బీరప్ప స్వామి బోనాల ఊరేగింపు



ఝరాసంగం,మేజర్ న్యూస్: ఝరాసంగం మండలంలోని గుంతమర్పల్లి గ్రామంలో శ్రీ బీరప్ప స్వామి జాతర మహోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ ఉత్సవాలు శుక్రవారం ఇక్కడ ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈనెల 24వ తేదీ వరకు ఉత్సవాలను వైభవంగా చేపట్టడానికి ఏర్పాట్లు చేశారు. ఆదివారం ఉదయమే ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.అలాగే సాయంత్రం బోనాల ఊరేగింపును అంగరంగ వైభవంగా నిర్వహించారు. డప్పు చప్పుళ్ళు, పోతరాజుల విన్యాసాలు తదితరులతో బోనాల కార్యక్రమం కనుల పండుగగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్,ఝరాసంగం మండల బీఆర్ఎస్ అధ్యక్షులు వెంకటేశం, నాయకులు నరసింహా గౌడ్, మాణిక్ ప్రభు, కిషన్, కురుమ యాదవ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా విస్తృత వాహనాల తనిఖీలు



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : లోక్ సభ ఎన్నికల సందర్భంగా పోలీస్ కమిషనర్ అనురాధ ఆదేశానుసారం జిల్లా వ్యాప్తంగా సిఐలు, ఎస్ఐలు సిబ్బంది, కేంద్ర బలగాలతో కలిసి అదివారం రోజున విస్తృతంగా వాహనాల తనిఖీ నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఫ్రీ అండ్ ఫెయిర్ ఎన్నికల నిర్వహణ గురించి, ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున 50 వేల కంటే ఎక్కువ డబ్బులు వెంట తీసుకుని వెళ్లకూడదని సూచించారు. ఎవరైనా అత్యవసరంగా ఎక్కువ మొత్తంలో డబ్బులు తీసుకొని వెళితే సంబంధిత ఆధారాలు తప్పకుండా వెంబడి ఉంచుకోవాలని సూచించారు. వాహనాల తనిఖీ నిర్వహించేటప్పుడు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. వాహనదారులు కూడా పోలీస్ శాఖకు సహకరించాలని సూచించారు. ఓటర్లను ప్రభావితం చేయకుండా డబ్బులు, ఇతర గిఫ్ట్ ఆర్టికల్స్, లిక్కర్ అక్రమ రవాణా జరగకుండా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ నెల 21 నాటికి వాహన తనిఖీలలో 66,10,840 లక్షల రూపాయలు సీజ్ చేయడం జరిగిందన్నారు.

# 21ఎన్కెడి400 : చీలపల్లి మలుపు వద్ద ఢీకొన్న కార్లు

## రెండు కార్లు ఢీ ఇద్దరికి గాయాలు



పెద్దశంకరంపేట, మేజర్ న్యూస్ : పెద్దశంకరంపేట చీలపల్లి సర్వీసు రోడ్డు మలుపు వద్ద ఆదివారం రెండు కార్లు ఢీకొన్న సంఘటనలో ఇద్దరికి గాయాలయ్యాయి. నిజాంపేటకుచెందిన వీరేశం తన కారులో అల్లాదుర్గం వైపు నుంచి నిజాంపేటకు వెళ్తుండగా పెద్దశంకరంపేటకు ప్రియాంక కాలనీకి చెందిన భూమయ్య తన కారులో సంగారెడ్డికి బయలుదేరగా చీలపల్లి మలుపు వద్ద అదుపుతప్పి రెండు కార్లు ఢీకొన్నాయి. వేర్వేరు కార్లలోని అశ్విని, మారెమ్మలకు స్వల్పగాయాలయ్యాయి. కార్లలోని బెలూన్లు తెరుచుకోవడంతో స్వల్పగాయాలతో బయటపడ్డారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థిని జహంగీర్‌ని గెలిపించాలి



మద్దూర్/మేజర్ న్యూస్ : నేడు జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో సిపిఎం పార్టీ అభ్యర్థి ఎండి జహంగీర్ ని అధిక మెజార్టీతో గెలిపించాలని సిపిఎం పార్టీ మద్దూరు మండల కార్యదర్శి ఆలేటి యాదగిరి అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం మద్దూరు మండల కేంద్రంలో ప్రచారం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ అనునిత్యం పేద ప్రజల కోసం పోరాడుతున్న ఎర్రజెండా సిపిఎం కు ఓటు వేసి భువనగిరి అభ్యర్థి ఎండి జహంగీర్ ని అధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ప్రజల కోసం పోరాడే వ్యక్తిని గెలిపిస్తే పార్లమెంట్లో ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుకు అవుతాడని అన్నారు. అపకాశవాద మతోన్మాద పార్టీలకు అవకాశం ఇవ్వకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు అల్ల రమేష్ పిట్టల నరేష్, అల్ల శ్రీకాంత్, మల్లేశం, పరశురాములు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకట్రాంరెడ్డి గెలుపు..మెదక్ అభివృద్ధికి మలుపు

## బొల్లారంలో పర్యటించిన బిఆర్ఎస్ మెదక్ లోక్ సభ అభ్యర్థి వెంకటరామిరెడ్డి, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:జిల్లా కలెక్టర్ గా, సమాజ సేవకుడిగా, ఉన్నత విద్యావంతుడిగా, సమాజం అభివృద్ధికి నిరంతరం పాటుపడే వ్యక్తిత్వం కలిగిన బిఆర్ఎస్ పార్టీ మెదక్ లోక్ సభ అభ్యర్థి వెంకట్రాంరెడ్డి గెలుపు మెదక్ పార్లమెంట్ అభివృద్ధికి మలుపు లాంటిదని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం.. బొల్లారం మున్సిపల్ చైర్మన్ కోలన్ రోజా బాల్ రెడ్డి, మున్సిపల్ ప్రజాప్రతినిధులను స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డితో కలిసి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. అనంతరం బొల్లారం మున్సిపల్ పరిధిలోని సాయిబాబా దేవాలయం, శివాలయం, అమ్మవారి దేవాలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. పరిపాలన దక్షత కలిగిన అభ్యర్థిని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మెదక్ బరిలో నిలిపారని, పార్లమెంట్లో తెలంగాణ వాదం బలంగా వినిపించేందుకు బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నేడు వాటి అమలులో ఘోరంగా విఫలం చెందడంతో పాటు, అమలుపై ప్రశ్నించిన ప్రతిపక్ష పార్టీలపై అసహనం వెళ్ళగక్కడం వారి చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు. రాబోయే 22 రోజుల పాటు ప్రతి కార్యకర్త ప్రజల వద్దకు వెళ్లి, బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని ప్రజలకు విన్నవించడంతోపాటు, కాంగ్రెస్, బిజెపి పార్టీల మోసపూరిత హామీలను వివరించాలని కోరారు. ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. ఉమ్మడి జిల్లా పరిధిలో వివిధ హోదాల్లో పనిచేసిన తనకు మెదక్ పార్లమెంట్ పరిధిలోని ప్రతి గ్రామం పై పూర్తి అవగాహన ఉందని, ప్రభుత్వ నిధులతో పాటు సొంత నిధులతో వివిధ కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రణాళికలు రూపొందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రోజా బాల్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి కొలన్ బాల్ రెడ్డి, పార్టీ మున్సిపల్ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు వి.యాదిరెడ్డి, శేషారెడ్డి,మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రహదారులపై ధాన్యం ఆరబోస్తే చర్యలు తప్పవు : సి ఐ శ్రీనివాస్



సిద్ధిపేట / దుబ్బాక , మేజర్ న్యూస్ : రహదారులపై వరి ధాన్యం ఆరబోసే వారిపై చర్యలు తప్పవని దుబ్బాక సీఐ శ్రీనివాస్ హెచ్చరించారు.ఆదివారం రోజున తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రైతులు వారు పండించిన వరి ధాన్యాన్ని కల్లాల్లో గానీ, ఇతర ఖాళీ ప్రాంతాల్లో గాని ఆరబోయాలని సూచించారు.రహదారులపై ఆరబోయవద్దని అన్నారు. రహదారులపై ధాన్యం ఆరబోసి, దానిపై ప్లాస్టిక్ సంచులు, బండ రాళ్లు పెట్టడం ద్వారా వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారని అన్నారు. రాత్రిపూట ద్విచక్ర వాహనాలపై వస్తున్న వాహనదారులు తీవ్రంగా గాయపడి అంగవైకల్యానికి గురవడంతో పాటు కొంత మంది యువకులు వారి ప్రాణాలను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నెల 20 నాడు రాత్రి మండల పరిధిలోని అప్పనపల్లి-తోర్నాల గ్రామాల మధ్య ఉన్న రహదారిపై పోసిన వరి ధాన్యం కుప్పలను ఢీకొని ఒక ద్విచక్ర వాహనదారుడు మృతి చెందడం బాధాకరమన్నారు. వాహనదారులు రహదారిపై ప్రయాణించేటప్పుడు ధాన్యం కుప్పలను తప్పనిసరిగా గమనించి నెమ్మదిగా వెళ్లాలని కోరారు. అజాగ్రత్తగా వాహనం నడపడం ద్వారా ప్రమాదాల బారిన పడి, వారి కుటుంబాలు రోడ్డు పాలవుతున్నాయని తెలిపారు. వాహనదారులు మద్యం తాగి వాహనాలను నడపవద్దని సూచించారు.

# తాటి చెట్టు పైనుండి పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలు



చేర్యాల/మేజర్ న్యూస్ : తాడిచెట్టు పై నుండి పడి గీత కార్మికునికి తీవ్ర గాయాలైన సంఘటన సిద్దిపేట జిల్లాచేర్యాల మండలంలోని చిట్యాల గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. ఈ సందర్భంగా స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన గొట్టిపర్తి నర్సయ్య గౌడ్ అనే గీత కార్మికుడు రోజువారి దినచర్యలో భాగంగా ఆదివారం ఉదయం తాటి చెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా ప్రమాదవశత్తు కాలుజారి కింద పడినట్లు తెలిపారు. గీత కార్మికుడు చెట్టు పై నుండి పడి తీవ్ర గాయాలైన సంఘటన స్థానికులు గమనించి వెంటనే కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో కుటుంబ సభ్యులు సంఘటన స్థలానికి చేరుకొని చికిత్స నిమిత్తం సిద్దిపేట ఏరియా ఆసుపత్రికి తరలించగా తీవ్ర గాయాలతో పరిస్థితి విషమంగా ఉందని మెరుగైన వైద్య చికిత్సల కోసం హైదరాబాద్ తీసుకెళ్లాలని వైద్యులు సూచించగా కుటుంబ సభ్యులు హుటాహుటిన హైదరాబాద్ కు తరలించినట్లు తెలిపారు. నిరుపేద కుటుంబానికి చెందిన నర్సయ్య కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు గౌడ సంఘం నాయకులు కోరారు.

# వడ్ల కుప్పను డీ కోని యువకుడు మృతి

సిద్దిపేట రూరల్,మేజర్ న్యూస్: రోడ్డు పై పోసిన వడ్ల కుప్పను బైక్ డీ కోన్న ఘటనలో యువకుడు మృతి చెందిన సంఘటన రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తోర్నాల గ్రామ శివారులో శనివారం రాత్రి చోటుచేసుకుంది. రూరల్ సీఐ శ్రీను తెలిపిన వివరాల ప్రకారం.... దుబ్బాక మండలం అప్పనపల్లి గ్రామానికి చెందిన దుబాసి భాను(24) శనివారం రాత్రి తిమ్మాపూర్ గ్రామంలో తన చెల్లెలు రిసెప్షన్ కు వెళ్లిన అతను తన బైక్ పై రాత్రి 12 గంటల సమయంలో తిమ్మాపూర్ నుండి తోర్నాల మీదుగా అప్పనపల్లి వెళ్తుండగా, తోర్నాల గ్రామ శివారు చింతచిన్నకుంట వద్ద వడ్ల కుప్పలను డీకోని అక్కడికక్కడే మృతి చెందాడు. నిరక్ష్యంగా రోడ్డుపై వడ్ల కుప్పలను పోసి తన తమ్ముడి మరణానికి కారణమైన, తోర్నాల గ్రామానికి చెందిన వాసూరి యాదయ్య, వాసూరి తిరుపతి లపై చర్యలు తీసుకోవాలని బాను అన్న ప్రశాంత్ పిర్యాదు మేరకు రూరల్ సీఐ శ్రీను కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఈసందర్భంగా ఆదివారం ఉదయం ఆయన గటన స్థలాన్ని పరిశీలించి, రైతులు ఎవరైనా వారి ధాన్యాన్ని రోడ్లపై పోయవద్దని, నిర్లక్ష్యంగా రోడ్లపై పోసి రోడ్డు ప్రమాదాలకు, వ్యక్తుల మరణాలకు కారణమవుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.



# వాహనాలు తనిఖీ చేస్తున్న ఎస్ ఐ పరశురాం



మిరుదొడ్డి,మేజర్ న్యూస్ : లోక్ సభ ఎన్నికల సందర్భంగా సి పి అనురాధ ఆదేశానుసారం మండల పరిధిలోని లింగుపల్లి గ్రామ శివారులో ఎస్ ఐ పరశురాం తన సిబ్బంది తో కలిసి ఆదివారం రోజున విస్తృతంగా వాహనాల తనిఖీ నిర్వహిసీచారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ ఫ్రీ అండ్ ఫెయిర్ ఎన్నికల నిర్వహణ గురించి, ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున 50 వేల కంటే ఎక్కువ డబ్బులు వెంట తీసుకుని వెళ్లకూడదని అన్నారు.ఎవరైనా అత్యవసరంగా ఎక్కువ మొత్తంలో డబ్బులు తీసుకొని వెళితే సంబంధిత ఆధారాలు తప్పకుండా వెంబడి ఉంచుకోవాలని సూచించారు. ఓటర్లను ప్రభావితం చేయకుండా డబ్బులు, ఇతర గిఫ్ట్ ఆర్టికల్స్, లిక్కర్ అక్రమ రవాణా జరగకుండా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

# లోకసభ ఎన్నికల్లో కారు పార్టీ గెలుపు పక్కా

## వెంకట్రామిరెడ్డి గెలుపే మా లక్ష్యం

## తాజా మాజీ సర్పంచ్ రాచర్ల నరేష్ గుప్తా.



జగదేవపూర్,మేజర్ న్యూస్ : లోకసభ ఎన్నికల్లో కారు పార్టీ గెలుపు పక్కా అని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకట్ రామిరెడ్డి గెలుపే తమ లక్ష్యం అని గెలుపే మా లక్ష్యం గా బిఆర్ఎస్ కార్యకర్తలు పనిచేస్తామని చాట్లపల్లి తాజా మాజీ సర్పంచ్ రాచర్ల నరేష్ గుప్తా అన్నారు. ఈ సందర్భంగా మీడియా తో మాట్లాడుతూ బీజేపీ, కాంగ్రెస్ పార్టీలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని గత టీఆర్ఎస్ పాలనలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 10 సంవత్సరాల కాలంలో ఇచ్చిన హామీలను నెరవేర్చారని ఇప్పటికి ఇప్పుడు ఆయన చేపట్టిన సంక్షేమ పథకాలు ఏ..వొక్కటి కూడా ప్రజలు మరవలేదని ఏ.. గ్రామానికి వెళ్లిన, ఏ పట్టణానికి వెళ్ళినా ఆయన చేసిన అభివృద్ధి ప్రజలు మరవలేదని అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను రేవంత్ సర్కార్ అమలు చేయడంలో విఫలమైందని అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి అధికారం చేపట్టాక వరి పొలాల్లో నీరు లేక పంటలు ఎండుతున్నాయని అన్నారు. వీటన్నింటి దృష్టి పెట్టుకొని బిఆర్ఎస్ అభ్యర్థిగా వెంకట్ రామిరెడ్డి ని ఎంపిక చేయడం గొప్ప విషయమని అన్నారు.జరగబోయే లోకసభ ఎన్నికల్లో వెంకట్ రామిరెడ్డి ని ఎంపీగా గెలిపించి తీరుతామని అన్నారు.

# పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలి

## –కాంగ్రెస్ లో చేరిన పుల్లూరు మాజి ఎంపీటీసీ



సిద్దిపేట రూరల్,మేజర్ న్యూస్: రూరల్ మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ప్రతీ కార్యకర్త కృషి చేయాలని పార్టీ నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ అన్నారు. ఆదివారం మండల అద్యక్షుడు గరిపల్లి రాములు అద్వర్యంలో సిద్దిపేట రూరల్ మండలం పుల్లూరు గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సంతోషి మహేష్ టీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరగా, వారికి హరికృష్ణ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం కోసం కలసికట్టుగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు కనకయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బంజారాహిల్స్‌లో సరోజ్ ఫ్యాబ్రిక్స్ ప్రారంభం







హైదరాబాద్ మేజర్ న్యూస్ : ముంబైలో పేరుగాంచిన సరోజ్ ఫ్యాబ్రిక్స్ ఇప్పుడు హైదరాబాద్ వాసుల కోసం నగరంలో అడుగు పెట్టింది. బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 11 ఈ స్టోర్ ను శనివారం సినీనటి సోనియా సింగ్ ప్రారంభించారు. దక్షిణ భారతదేశంలో తన ఉనికిని విస్తరించిన ఈ ముంబై ఫేమస్ ఫాబ్రిక్ బ్రాండ్ సౌత్ ఇండియా మొత్తం తన డిజైనర్ మార్కెట్‌ను విస్తరించనుంది.

ముంబై, పూణే మరియు జైపూర్‌లోని వారి దుకాణాల నుండి భారతదేశం అంతటా మరియు విదేశాలలో. సరోజ్ ఫ్యాబ్రిక్స్ దేశవ్యాప్తంగా వివిధ పెద్ద ఫ్యాషన్ హౌస్‌లు, సెలబ్రిటీల ఫ్యాషన్ డిజైనర్లు, రన్‌వే షోలు మరియు ప్రతిష్టాత్మకమైన ఫ్యాషన్ వీక్‌లకు ఒక సొల్యూషన్ ఉంది. ఈ సందర్భంగా సినీనటి సోనియా సింగ్ మాట్లాడుతూ సరోజ్ ఫ్యాబ్రిక్స్ ప్రారంభోత్సవంలో భాగమైనందుకు చాలా సంతోషంగా ఉంది అని. ఇది కేవలం ఫాబ్రిక్ కాదని, ఇది మీ వాలెట్లలో సులభంగా ఉండే విలాసవంతమైన డిజైనర్ ఫ్యాబ్రిక్ అని. మీ అన్ని డిజైనర్ అవసరాలకు ఇది వన్-స్టాప్ సొల్యూషన్. స్టైలింగ్ నుండి డిజైనర్ ఫ్యాబ్రిక్స్, అన్‌స్టిచ్డ్ సూట్‌లు, దుపట్టాల వరకు అన్నీ ఇక్కడ కవర్ చేయబడ్డాయని అన్నారు. అలాగే సరోజ్ ఫ్యాబ్రిక్స్ డైరెక్టర్ అశోక్ మోడీ మాట్లాడుతూ. మేము 1976లో, సరోజ్ ఫ్యాబ్రిక్స్‌లో ఫ్యాషన్ అభిమానుల కోసం రిటైల్ ప్రపంచంలోకి ప్రవేశించి నేడు హైదరాబాద్‌కు అత్యుత్తమ ఫ్యాబ్రిక్స్ అనుభవాన్ని అందించడం పట్ల తాము సంతోషిస్తున్నామని. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన ఈ అతిపెద్ద ఫ్యాబ్రిక్స్ షోరూమ్ డిజైనర్లకు ఒక వరం అవుతుందని పెళ్లి మరియు రోజువారీ ఫ్యాషన్ ఫ్యాబ్రిక్‌ల కోసం ఈ స్టోర్ ను ప్రత్యేక రూపొందించామని దాదాపు 50 సంవత్సరాల నైపుణ్యంతో, సరోజ్ ఫ్యాబ్రిక్స్ ప్రజలకు అవసరమైన అన్ని శుభకార్యాలతో పాటు, ఫ్యాషన్ డిజైనర్లు, సినిమాలు, సీరియల్స్, ఎగుమతిదారులు, బోటిక్ యజమానులు, ఫ్యాషన్ పరిశ్రమకు అత్యుత్తమ నాణ్యత గల బట్టలను సరఫరా చేయడం ద్వారా నమ్మకాన్ని సంపాదించుకుందని స్పష్టం చేశారు.

## పార్లమెంట్ బరిలో రాష్ట్రీయ మనవ్ పార్టీ - 8 మంది అభ్యర్థులకు బీఫామ్స్ అందజేత



సోమాజిగూడ/మేజర్ న్యూస్:పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రం నుండి పోటీ చేస్తున్న 8మంది అభ్యర్థులకు ఆదివారం సోమాజిగూడలోని రాష్ట్రీయ మానవ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పౌల్ సత్యనదన్ డేవిడ్ ఆధ్వర్యంలో జాతీయ అధ్యక్షులు యోగేష్ శెట్టి ,జాతీయ కార్యదర్శి మొహ్మద్ నిజాముద్దీన్ చేతులమీదుగా బి ఫామ్స్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పౌల్ డేవిడ్ తో కలిసి ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు యోగేష్ శెట్టి మాట్లాడుతూ దేశంలో ఉన్న చాలా రాజకీయ పార్టీలు డబ్బు ఉన్నవారికి ప్రాధాన్యత కల్పిస్తూ టికెట్లు అమ్ముకోవడం జరుగుతుంది కానీ ఒక్క రాష్ట్రీయ మానవ్ పార్టీ మాత్రమే పేదవారి అభివృఎద్ధి కోసం అహర్నిశలు కృఎషి చేస్తోందని అన్నారు. పార్టీలో కష్టపడి పనిచేసే పేదవారికే టిక్కెట్ ఇచ్చి వారి అభివృఎధి కోసం తోడ్పడుతుంది అని పోటీ చేస్తున్న వారి వివరాలు ప్రకటించారు. అదిలాబాద్ నుండి వెంకట్ రావు, పెద్ద పల్లి-చందు, వరంగల్-నరసయ్య,కరీంనగర్- బాయర్ శ్రీనివాస్, నిజామాబాద్- బోయిగిర్ పోషం, ఖమ్మం-గుంపల రాజేందర్,బొనగిరి-జునగద్ రాజు కుమార్,మల్కాజిగిరి-గీత సింధు, మొత్తం 8 మందికి బి ఫాంలు అందజేశారు. తెలంగాణలో రాష్ట్రీయ మానవ్ పార్టీ నుండి పోటీచేస్తున్న వారికి ఓటు వేసి బారి మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

## బొటానికల్ గార్డెన్స్‌లో కె.వి.ఆర్ సందడి



హైదరాబాద్ మేజర్ న్యూస్ : చేవెళ్ల బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి వినూత్న రీతిలో ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. ఆదివారం అయినా శేరిలింగంపల్లిలోని బొటానికల్ గార్డెన్స్లో సందడి చేశారు. ఉదయం వాకర్స్ తో కలిసి వాకింగ్ చేశారు. స్థానిక యువకులతో కలిసి విన్యాసాలు చేశారు. కరాటే నేర్చుకుంటున్న చిన్నారులతో కలిసి ఆటలాడారు. ఈ సందర్భంగా బొటానికల్ గార్డెన్స్ లోని వర్కర్స్ తో ముచ్చటించిన కొండా విశ్వేశ్వర్ రెడ్డి దేశ హితం కోసం నరేంద్ర మోడీ చేపట్టిన సాహసోపేతమైన నిర్ణయాలను వివరించారు. ధర్మ పరిరక్షణ కోసం నరేంద్ర మోడీ మరోసారి ప్రధాని చేయాలని కోరారు. మే 13న స్వచ్ఛందంగా తరలివచ్చి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కొండా విశ్వేశ్వర్ రెడ్డి కోరారు. పట్టణ ప్రాంతాల్లో పోలింగ్ శాతం తక్కువగా నమోదు కావడంపై ఆయన వారికి అవగాహన కల్పించారు. కొండా విశ్వేశ్వర్ రెడ్డి వెంట శేరిలింగంపల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్, స్థానిక బిజెపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

### ఎన్జీఓస్ కాలనీ శాఖా గ్రంథాలయానికి పుస్తకాల అందజేత



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం ఎన్జీఓస్‌కాలనీలోని శాఖా గ్రంథాలయానికి పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలను అందజేశారు. వెటర్నరీ యూనివర్శిటీ రిటైర్డ్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి పి. దేవేంద్రరావు ఆయన తల్లిదండ్రులు పి. శ్రీరాములు తులసిరత్నం ల జ్ఞాపకార్థం శనివారం పుస్తకాలను గ్రంథాలయానికి పంపిణీ చేశారని గ్రంథ పాలకురాలు ఎన్. పద్మ తెలిపారు. ఈ పుస్తకాలు పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్దులకు ఎంతగానో ఉపయోగపడతాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ రిటైర్డ్ అధికారి పి.వి.వి సత్యనారాయణ, పంపన వెంకటేశ్వర్‌రావు, చింతపల్లి ప్రసాద్, పుండరీకాక్షుడు, తెలంగాణ గ్రూప్ - 1 అధికారుల సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ నూతనకంటి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరం కలిస్తే ... బిజెపి ఓటమి ఖాయం

- రాష్ట్రంలో మతోన్మాద,ఫాసిస్టు, - నియంతృత్వ బిజెపిని ఓడిద్దాం...

-సిపిఐ, ఆప్ పార్టీ సారథుల భేటీలో తీర్మానం



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :ఆమ్ ఆద్మీ పార్టి రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ నేతృఎత్వం లో, ఆ పార్టి మహిళా వింగ్ ప్రధాన కార్యదర్శి యమునా గౌడ్,యువజన విభాగం అద్యక్షులు విజయ్ మల్లంగి, సోషల్ మీడియా భాద్యులు మహమ్మద్ సోహల్ లు ఆదివారం భారత కమ్యునిస్టు పార్టి తెలంగాణా కార్యదర్శి , ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు ను హిమాయత్ నగర్ లోని రాష్ట్ర కార్యాలయం, మక్దూం భవన్ లో భేటి అయ్యారు. ప్రస్తుతం దేశం లో వున్న రాజకీయాలపై చర్చించారు. ఇరు పార్టి ల నాయకత్వం రాష్ట్రం లో బిజెపి ని ఓడించాలని, అందుకై ఇండియా అలయన్స్ లోని అన్ని పార్టీల ను ఒకే వేదికపైకి రావాలని ఆకాంక్షించారు. రాబోయే పార్లమెంటు ఎన్నికలలో మతోన్మాద పార్టి లను మట్టి కరిపించాలని అందుకై, విద్యార్ధి, యువజన, మహిళా, కార్మిక రైతాంగ,సంఘాలతో సమావేశాలను సదస్సు లను ఏర్పాటు చేసి ప్రజలను చైతన్యవంతులను చేయాలనీ పిలువు ఇచ్చారు. ప్రపంచం లోనే అతిపెద్ద కుంభకోణం ఎలక్టోరల్ బాండ్లు అని, సుప్రీంకోర్టు కల్పించుకొని ఎలక్టోరల్ బాండ్లు పెద్ద అవినీతి అని బయట పెట్టిన విషయాన్ని ప్రజలకు తెలియ చెప్పాలని ప్రకటించారు. పోరాటున మరొక సారి బిజెపి గెలిస్తే ఈ దేశం లో ప్రజాస్వామ్యం పాతి పెట్టబడుతుందని, రాబోయే ఎన్నికలలో బిజెపి, ఏం ఐ ఎం లను ఓడించాలని పిలువు నిచ్చారు.

## బటర్ మిల్క్, దుస్తులు పంపిణీ



హైదరాబాద్, మేజర్ న్యూస్: మండుతున్నవేసవిలో అనేక ఇబ్బందులను ఎదు ర్కొంటూ విధులు నిర్వ హిస్తున్న ఆర్ టి సి డ్రైవర్లు, కండక్టర్లు, పాద చారులు, వాహన దారు లకు, బట్టర్ మిల్క్, బిస్కెట్స్ అందించి, రోడ్ల పక్కన జీవనం సాగిస్తున్న అనాథలు, నిరా శ్రయులకు దుస్తులు, బట్టర్ మిల్క్ , బిస్కెట్ ప్యాకెట్స్ అందించాము. ఈ కార్యక్రమములో స్కై ఫౌండేషన్ ప్రెసిడెంట్ డాక్టర్. వై. సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ.పావని, సభ్యులు శుభం మొదలగు వాళ్ళు పాల్గొన్నారు.

## రంజిత్ రెడ్డికి గజమాలతో సత్కరించి స్వాగతం పలికిన అనిల్ రెడ్డి



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి శేరిలింగంపల్లి ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్,ఆల్విన్ కాలని కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ లతో కలిసి తీసిన భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఆల్విన్ కాలని డివిజన్ ఫేస్ 2 ,లాస్ట్ బస్టాప్ వద్ద, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అనిల్ రెడ్డి ఆధ్వర్యంలో ఎంపి అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి కి స్వాగతం పలుకుతూ పటాసులు పేల్చి భారీ గజమాలతో సత్కరించి స్వాగత పలికారు. అనంతరం భారీ బైక్ ర్యాలీలో పాల్గొని ఎన్నికల ప్రచారం లో ఎమ్ పి రంజిత్ రెడ్డి అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అనిల్ రెడ్డి అభిమానులు ,శ్రేయోభిలాషులు, కాంగ్రెస్ నాయకులు ,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# థాంక్యూ సార్....

**పెట్రోలింగ్ వాహనంలో విద్యార్థినిని తీసుకెళ్లి పరీక్ష రాసిన నారాయణగూడ ఇన్స్పెక్టర్**



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : నల్గొండ జిల్లా నార్కెట్పల్లికి చెందిన వైష్ణవి కి అంబర్పేటలోని పటేల్ నగర్ వద్ద ఉన్న గవర్నమెంట్ బాయ్స్ హై స్కూల్ లో టీఎస్ఆర్జేసీ పరీక్ష సెంటర్ పడింది. దీంతో వాళ్ళ అమ్మమ్మతో కలిసి ఆటోలో సెంటర్కు బయలు దేరగా, ఆటోడ్రైవర్ తప్పిదంతో నారాయణగూడ లోని విటల్వాడీలో ఉన్న గురు నానక్ హై స్కూలుకు ఉదయం 9 : 45 గంటల కు తీసుకొచ్చాడు. హాల్ టికెట్ మీద ఉన్న సెంటర్ కాకపోవడంతో, వైష్ణవి ఆందోళనతో దిక్కుతోచని స్థితిలో పడిపోయి ఏడుస్తుంది. ఇదే సమయంలో ఆ సెంటర్ వద్ద కు పెట్రోలింగ్ నిమిత్తం నారాయణగూడ ఇన్స్పెక్టర్ యు.చంద్రశేఖర్ చేరుకున్నాడు. ఆందోళన చెందుతున్న విద్యార్థిని గమనించి ఆరా తీయగా.. విషయం తెలిసింది. పరీక్షకు కేవలం 15 నిమిషాల సమయం మాత్రమే ఉండటంతో, మరో ఆలోచన చేయకుండా ఇన్స్పెక్టర్ పాపను పోలీస్ పెట్రోలింగ్ వాహనంలో తీసుకొని అంబర్పేటలోని ఎగ్జామ్స్ సెంటర్ కు రెండు నిమిషాల ముందే చేర్చాడు. విద్యార్థిని ఆనందంగా పరీక్ష రాసి, తన అమ్మమ్మతో కలిసి ఇన్స్పెక్టర్కు ఫోన్ చేసి కృతజ్ఞతలు తెలిపి, సంతోషాన్ని వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మీడియాతో మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి పరీక్ష ఏదైనా సెంటర్ కు పది నిమి షాలు ముందే చేరుకునేలా ప్లాన్ చేసుకుంటే... ఇబ్బందులు ఉండవని విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా శ్రీ వీరాంజనేయ నాభి శిల ప్రతిష్ట మహోత్సవాలు

● ఆలయాలు ప్రశాంతతకు నిలయాలు శ్రీ మాధవానంద సరస్వతి స్వామి పాల్గొన్న ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి



నర్సాపూర్ : సూర్య మేజర్ న్యూస్ : నర్సాపూర్ మండల పరిధిలోని అవంచ గ్రామంలో ఆదివారం శ్రీ వీరాంజనేయ ప్రతిష్ట, నాభి శిల (బొడ్డు రాయి) మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు, ఈ మేరకు నూతనంగా గుడి ఏర్పాటుకు జీవక ఇండస్ట్రీస్ యజమాని మోహన్ లాల్ అగర్వాల్, జీవక ఇండస్ట్రీస్ ప్లాంట్ ఇంచార్జ్ హరీష్ ల సహకారంతో నిర్మించిన వీరాంజనేయ శివ పంచాయతన సహిత నాభి శిల ( బొడ్డు రాయి ) ప్రతిష్ట కార్యక్రమం శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి స్వామి కరకమలములచే ఆయన పర్యవేక్షణలో ప్రతిష్టాపన జరిగింది. ఈ సందర్భంగా శ్రీ శ్రీ మాధవ ఆనంద సరస్వతి స్వామి మాట్లాడుతూ ఆలయాలు ప్రశాంతతకు నిలయాలని ఆధ్యాత్మిక చింతనకు దారి చూపుతుందన్నారు. గ్రామాలలో ఇలాంటి ఆలయాలు నిర్మించడం అభినందనీయమని అన్నారు. ఆలయాలు నిర్మించడమే గాక దేవతామూర్తుల ప్రతిష్ట మహోత్సవాలు ఘనంగా జరుపుకోవడం విశేషం అన్నారు. ప్రతి ఒక్కరూ భక్తి భావన కలిగి భగవంతుని అరాధన చేయాలన్నారు భగవంతుని ఆరాధన చేస్తే ముక్తిమార్గం లభిస్తుందని ఆయన ఉత్పాదించారు. ఈ ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమాలకు ఎమ్మెల్యే సునీతా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజు రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, మాజీ ఎంపీపీ లలిత నర్సింగ్, నాయక్. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లేశంలు, హాజరయ్యి ఈ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ ఆలయ నిర్మాణాలు ప్రతిష్ట మహోత్సవాలకు శ్రీ శ్రీ మాధవానంద సరస్వతీ స్వామి ఆశీస్సులచే వీరాంజనేయ శివ పంచాయతన ధ్వజస్తంభ నాభి శిలా యంత్ర ప్రతిష్ట మూర్తి ప్రతిష్ట అనంతరం పూర్ణాహుతి శాంతి కళ్యాణం మహదాశిర్వచనం తీర్థప్రసాదాల వితరణ వంటి కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆవంచ గ్రామంలో వీరాంజనేయ ఆలయం నిర్మాణం విగ్రహ ప్రతిష్ట బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమాలకు సహకరించిన దాత జీవక ఇండస్ట్రీస్ యజమాని మోహన్ లాల్ అగర్వాల్ కుటుంబం ప్లాంట్ ఇంచార్జ్ హరీష్ ను గ్రామ ఉత్సవ కమిటీ సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ కరుణాకర్ తో పాటు ఎంపీటీసీ శోభా విజయ్ కుమార్, నరసింహా రెడ్డి, మధుసూదన్ రెడ్డి , లొంక జగన్, జనార్దన్ రెడ్డి, తిరుపతి రెడ్డి, శ్రీపాల్ రెడ్డి, కాంగ్రెస్ యూత్ సభ్యులు రవి యాదవ్, రాజు, చందు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం

: హాజరైన మంత్రి దామోదర



ఆందోల్ మేజర్ న్యూస్: జోగినాథ స్వామి రథోత్సవంలో భాగంగా ఆదివారం శివ పార్వతుల కల్యాణ -మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ హాజరై ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. జోగినాథ రథోత్సవ కమిటీ తరపున మంత్రి దామోదర కు శ్రీ జోగినాథ స్వామి ఆలయ కమిటీ శంకర్ ఆధ్వర్యంలో సత్కరించి జ్ఞాపికను అందచేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సురేందర్ గౌడ్, చిట్టిబాబు, నాగరాజు, రంగ సురేష్, పట్లోళ్ల రేఖ ప్రవీణ్, దుర్గేష్, చందర్, మాజీ ఎంపీపీ అధ్యక్షుడు రామ గౌడ్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు పట్లూరి శివ శేఖర్, డాకురి వెంకటేశం,చిట్యాల మధు, దితరులు పాల్గొన్నారు..

# టిఆర్ఎస్ పార్టీ వీడి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన దామోదర్ రాజనర్సింహ



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండల బిఆర్ యస్ పార్టీ అధ్యక్షులు బస్వారాజ్ పటేల్ జడ్పీటీసీ మల్లికార్జున్ పాటిల్ మాజీ డీసీఎంఎస్ చైర్మన్ సిద్ధన్న పాటిల్ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజానర్సింహా మరియు జాహిరాబాద్ లోకసభ కాంగ్రెస్ అభ్యర్థి మాజీ ఎంపీ సురేష్ షెట్కార్ గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ చేరడం జరిగింది రాయికోడ్ మండలం బి ఆర్ యస్ అధ్యక్షులు బస్వారాజ్ పాటిల్ మరియు మాజీ డీసీఎం యస్ చైర్మన్ సిద్దన్నపాటిల్ జడ్పీటీసీ మల్లికార్జున్ పాటిల్ గార్ల అనుచరులు వివిధ గ్రామ ల బి ఆర్ యస్ పార్టీ అధ్యక్షులు ఉపాధ్యక్షులు వార్డ్ మెంబర్లు ఎంపీటీసీలు సర్పంచులు మాజీ సర్పంచులు వందల సంఖ్యలో రాయికోడు మండలంలో టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది ఈయొక్క కార్యక్రమంలో బిఆర్ఎస్ రాయకోడ్ మండల పార్టీ అధ్యక్షులు బస్వరాజ్ పటేల్ మాట్లాడుతూ తిరిగి న స్వంత గూటికి చేరినందుకు చాలా సంతోషంగా ఉందని ప్రజల అభివృద్ధి నాకార్యకర్తల ధ్యేయం పార్టీలకు సంబంధం లేదు నా కార్యకర్తలే నాకు బలం బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు బసవరాజ్ పటేల్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హయాంలో ఎన్ని అభివృద్ధి పనులు జరిగాయని దామోదర్ రాజనర్సింహ గారు డిప్యూటీ సీఎం గా ఉన్నప్పుడు మండలంలో మోడల్ కాలేజ్ మరియు కంట్రోల్ నుండి మెటల్ కుంట వరకు ఆర్ అండ్ బి రోడ్డు ఎన్నో వివిధ రకాల అభివృద్ధి పనులు జరిగాయని బి ఆర్ యస్ ప్రభుత్వంలో ఏ ఒక్క అభివృద్ధి కూడా జరగకపోవడంతో విసుకు చెంది దామోదర్ రాజనర్సింహ గారి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో నా సొంత గూటికి చేరడం జరిగిందని మండల ప్రజల సేవ చేయడమే నా అంతిమ లక్ష్యం అని దామోదర్ గారి నాయకత్వం లో రాయికోడు మండలంలో అభివృద్ధి పనులకు నా శాయశక్తుల కృషి చేస్తానని టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలో అనుచరులతో కాంగ్రెస్ పార్టీలో చేరిన టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు మరియు అభిమానులకు అలాగే నా యొక్క అనుచరులకు ఎల్లవేళల అందుబాటులో ఉండి సేవ చేయడమే నా లక్ష్యమని బస్వరాజ్ పటేల్ తెలిపారు

# రక్త దానం చేసి మానవత్వాన్ని చాటిన సిద్దిపేట ట్రాఫిక్ కానిస్టేబుల్ తిరుపతి



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : జిల్లా కేంద్రంలోని ప్రవేట్ ఆసుపత్రిలో సిద్ధిపేట పట్టణానికి చెందిన చిన్న పాప చికిత్స పొందుతుండగా అత్యవసరంగా పాజిటివ్ బ్లడ్ అవసరము ఉన్నదని పోలీస్ మిత్రుల ద్వారా సమాచారం అందుకున్న సిద్దిపేట ట్రాఫిక్ కానిస్టేబుల్ తిరుపతి, వెంటనే స్పందించి సిద్ధిపేట మిత్ర బ్లడ్ బ్యాంక్ వెళ్లి బ్లడ్ డొనేట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా చికిత్స పొందుతున్న పాప యొక్క కుటుంబ సభ్యులు అత్యవసర సమయంలో బ్లడ్ డొనేట్ చేసిన కానిస్టేబుల్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా గ్రామ పెద్దల ఆధ్వర్యంలో శ్రీరామనవమి ఉత్సవాలు



నిజాంపేట్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మండల్ బాచేపల్లి గ్రామంలో శ్రీరామనవమి నుంచి గత ఐదు రోజులుగా గ్రామదేవతలకు బోనాలు ఎడ్లబండ్లు జరుగుతున్న సందర్భంలో ఆదివారం ఘనంగా గ్రామ పెద్దల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం కుస్తీ పోటీలను నిర్వహించారు ఈ సందర్భంగా మహారాష్ట్ర వివిధ మండలాల నుంచి కాకుండా వివిధ జిల్లాల నుంచి కూడా పాల్గొన్న మల్ల యోధులు తలపడ్డారు ఇందులో విశేషం ఏమనగా కరీంనగర్ జిల్లా నుంచి అమ్మాయిలు ఈ కుస్తీ పోటీలో పాల్గొన్నారు ఇన్ని సంవత్సరాల నుంచి ఈ సంవత్సరంలో చాలా అద్భుతమైన కుస్తీ పోటీలు జరిగాయని వచ్చిన ప్రేక్షకులు అన్నారు ఈ కుస్తీ పోటీలలో కొబ్బరికాయ నుంచి మొదలుకొని ఒకటి మూడు తులాలు వెండి కడియం రెండోది ఐదు తులాల వెండి కడియం అలాగే మూడవది ఎనిమిది తులాల వెండి కడియం విజేతలకు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వివిధ యూత్ సభ్యులు గ్రామ పెద్దలు ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు

# బొల్లారం పారిశ్రామిక వాడలో కార్పొరేట్ వైద్య సేవలు అందిస్తాం

పిబిఆర్ అస్పత్రి నిర్వాహకులు డాక్టర్ పి.కృష్ణ కాంత్ రెడ్డి
మల్టీస్పెషల్టి ఆసుపత్రి ఏర్పాటుకు ఘనంగా పూజా కార్యక్రమాలు



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని గండిగూడెం సమీపంలో పి.బి.ఆర్ ఆసుపత్రి ఏర్పాటు సందర్భంగా పూజా కార్యక్రమాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు డాక్టర్ పి.కృష్ణ కాంత్ రెడ్డి ఆధ్వర్యంలో పురోహితులు నాగార్జున ఆచార్యులు ద్వార పూజా వాస్తు పూజ, చండీ హోమం,సత్యనారాయణ వ్రతం పూజలను ఘనంగా నిర్వహించారు.పారిశ్రామిక వాడలోని ప్రజలకు మెరుగైన కార్పొరేట్ వైద్య సేవలను ఆసుపత్రి ద్వారా అందించేందుకు ఆసుపత్రి నిర్మాణం చేపడుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పారిశ్రామికవాడలో తక్షణ వైద్య సహాయం అందించేలా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అందుబాటులోకి తీసుకు వస్తున్నట్లు తెలిపారు.ఈ పూజా కార్యక్రమాలకు మాజీ జడ్పిటిసి కొలన్ బాల్ రెడ్డి, నాయకులు వి.చంద్రారెడ్డి, వి.వరప్రసాద్ రెడ్డి, బి.జైపాల్ రెడ్డి, వి.హనుమంత్, వి.వేణు పాల్ రెడ్డి, పి.లక్ష్మారెడ్డి, పి.శ్రీకాంత్ రెడ్డి, పి.విద్యా కాంత్ రెడ్డి, నాగిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, తదితర నాయకులు నిర్వాహకులు స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.